కథ

# ప్రేమా ఓ ప్రేమా!

పచ్చిగోళ్ళ సుధ

ప్రేమ ఒకవరం... ప్రేమ అమృతం... ప్రేమ ఆకాశం... ప్రేమ సముద్రం...ప్రేమ అనంతం...

"వినోదినీ...!"

ఆ పిలుపు వినగానే 'ప్రేమ కావ్యం' నవలలోంచి బయట పడింది వినోదిని.

"హాయ్...! వీణా! నువ్వా! రా రా... ఏమిటీ, ఈవేళప్పుడు దయచేసావ్?"

"తమర్నోసారి చూసి పోదామని..."

"జోక్ చెయ్యకు..."

"జోక్‌లూ... కార్టూన్లు నా కొస్తే నేనిక్కడ ఎందుకుంటాను డియర్. ఏ పత్రిక చూసినా... నేనే! అందరి మనసుల్లో నేనే! అంతటా నేనే!"

"ఆపవే తల్లీ! కదిపితే... కందిరీగవి..."

"ఏమో బాబూ... సామెతలు నాకు తెలియవు..."

"అబ్బబ్బ... నీతో చాలా గొడవే..."

"నే వెళ్తున్నా."

"ఇప్పుడేగా వచ్చావ్?"

" నాతో గొడవన్నావ్‌గా..."

"ఓరీ... భగవంతుడా...!"

"ఏంటీ... పిలవగానే వచ్చేస్తాడా ఏంటి?"

"ఈ గొడవకేం గానీ... వచ్చినపని చెప్పలేదు..."

"రేపు నాకు పెళ్ళిచూపులు..." సిగ్గుపడ్తూ చెప్పింది వీణ.

"నిజంగానా...."

"ఎక్కడైనా... అబద్ధంగా పెళ్ళిచూపు లుంటాయా?"

ఇంతకు ముందున్న నవ్వు మాయమైంది... వినోదిని ముఖంలో! ఒక్కసారిగా వినోదిని ఎందుకలా అయిపోయిందో వీణకు అర్థం కాలేదు. తన పెళ్ళి చూపులంటే వినోదిని సంతోష పడుతుందనుకుంది.

"ఏమిటీ? ఆకళ్లల్లో నీళ్ళు... ఏడుస్తున్నావా?" వీణ అడిగింది.

వినోదిని మాట్లాడలేదు.......

"ఏయ్... పిచ్చి విన్నూ! చిన్న పిల్లలా... ఏమిటిదీ? పెళ్ళి చూపులకు కూర్చున్న వెంటనే కుదిరిపోతే... ఈ దేశంలో ఇంత మంది పెళ్ళికాని ఆడ పిల్లలు వుండేవాళ్లు కాదు!" అంటూ నవ్వింది... వినోదినిని నవ్వించాలని!

వినోదిని నిశ్శబ్దంగా వుండిపోయింది.

వీణ ఆమె దగ్గరగా వెళ్ళి బుగ్గమీద ముద్దు పెట్టింది.

వినోదిని కళ్లల్లో నీళ్లు.

"వీణా! నన్ను క్షమించు. నీకు శుభం జరుగుతూంటే ఏడ్చేంత నీచురాల్ని కాదు. కాకపోతే... నేను ఒంటరి దాన్నయ్ పోతానేమోనని బాధ! అంతే! చిన్నప్పటి నుండీ నేను దురదృష్ట జాతకురాలిని. అమ్మపాల రుచితెలీదు! నాన్న ఒడిలో ఆడుకోలేదు. మరో మనిషి కోసం... తపించే నా హృదయాన్ని అర్థం చేసుకుని, దేవుడిలా నీడనిచ్చి అన్నంపెట్టి, చదివించి... అభిమానం, ఆప్యాయత ఈ రకంగా వుంటుందని తెలియచెప్పిన నా తండ్రి స్నేహితుడు రామారావ్ అంకుల్ కూడా యాక్సిడెంట్‌లో నాకు దూరమయ్యారు! ఒంటరి పక్షిలా... గమ్యం తెలియ కుండా సాగిపోతోన్న నా జీవితంలో నువ్వు అడుగుపెట్టావు! స్నేహం కూడా ఇంత తియ్యగా వుంటుందని నువ్వే రుచి చూపించావు! బాధనైనా... సంతోషాన్నైనా నీతో పంచుకునే నేను... ఈలోకమే నీవను కుంటోన్న నేను...నిన్ను వదిలి ఉండాల్సిన క్షణాలు ఎదురౌతాయన్న ఆలోచనే భరించలేక పోతున్నాను,అంతే!"

అంటూ ఆమె వీణ ఒడిలో వాలిపోయి వెక్కి వెక్కి ఏడ్చేసింది.

"వీణా! ఈ మనసుకు మరో మనసు తోడు లేకపోతే బ్రతకలేనన్న భయం పట్టుకుంది! ఎందుకో... నువ్వెంత దూరంలో వున్నా నా మనసులోనే వుంటావు."

"విన్నూ! నిన్నెలా మర్చిపోతా ననుకున్నావ్? నిన్ను మర్చిపోతే స్నేహానికే అర్థం లేకుండా పోతుంది. పేరు గుర్తులేదు గానీ ఒక కవి ఏమన్నాడో తెల్సా...'నేస్తమా... నిన్ను చూడా లని కళ్లుతెరిస్తే... నా కళ్ళలో కనిపించేది నువ్వు మాత్రమే.' అంటూ నిజమైన ఇష్టమంటే ఏమిటో చెప్పాడు!

ఈనిర్వచనం బావుంది కదూ...!"

"చాలా బావుందే... రెండు వాక్యాల్లో స్నేహమంటే ఏమిటో చెప్పిన ఆ కవికి మనసులోనే జోహార్లు అర్పిస్తున్నా."

"విన్నూ! ఇక వెళ్తాను. అమ్మ చూస్తూంటుంది. రేపు వస్తావ్ కదూ!"

"నేనెందుకు...?"

"టిఫిన్ ప్లేట్లు కడగడానికి"

ఇద్దరూ పకపకా నవ్వుకున్నారు.

వీణ అక్కడ్నుంచి వచ్చేసింది.

* * * * *

వినోదిని తలంటుకుంది. కొత్త చీర కట్టుకుంది. ముప్పై ఏళ్ళు నిండినా... పదహారేళ్ళ యవ్వనం ఆమెలో మిస మిస లాడ్తోంది.

చెపితేగానీ ఆమె వయసు తెలీదు. తెల్లని ఆమె శరీర సౌష్టవం... కాంతితాలికే చిలిపి కళ్లు... ఎప్పుడూ నవ్వుతూండే ఆమె పెదవులు... ఎదుటి వారిని ఆకట్టుకునే మాటకారి తనం... అన్నీ కలగల్పితే తయారైన అందాల బొమ్మ వినోదిని!

"హాయ్! విన్నూ... హాపీ బర్త్ డే టూ యూ" అంటూ చేతిలోని పూల గుత్తి వినోదినికి అందించింది వీణ.

వినోదిని ఇంట్లో పనివాడుగా పని చేస్తోన్న పద్దెనిమిది సంవత్సరాల గోపి అదంతా చూస్తున్నాడు.

అతడికీ ఏదో ఒకటి చేయాలనిపించింది. పరుగున చెరువు గట్టుకు వెళ్ళాడు.

నీటిలో అందంగా పేర్చిన కలువలు!. చెరువులో దిగి ఒక్కొక్క కలువను అందుకుని గుత్తిగా అమర్చాడు. పరుగున ఇల్లు చేరాడు.

"అమ్మాయి గారూ! అమ్మాయి గారూ... యాపీ బర్త్ డే," వచ్చీ, రాని ఇంగ్లీష్‌లో అంటూ ఆగుత్తిని వినోదిని చేతిలో వుంచాడు.

వీణ ఆ పూలను చూసి పగలబడి నవ్వింది.

గోపికి అర్థంగాక అయోమయంగా చూస్తున్నాడు.

వినోదిని... ఆ పూలను చూనన్తూ... "గోపి! ఎందుకింత కష్టపడి తెచ్చావ్?" నొచ్చుకుంది.

"కష్టం కాదు... సంతోషం...ఈ రోజు అమ్మాయి గారు పుట్టిన రోజు పండగ కదా!" అంటూ వెళ్ళిపోయాడు.

"విన్నూ! పిచ్చి వాడిలా వున్నాడు... లేకపోతే... కలువ పూలు తెస్తాడా ఎక్కడైనా?" అంది వీణ.



వినురుతున్నాడు! వాణ్ని అలా చూస్తుంటే నా కళ్ళు చెమర్చాయి. వాడు వాడి కోసం కన్నా నా కోసమే ఎక్కువ ఆలోచిస్తాడు!" తృప్తిగా అంది.

అపుడే గోపి వచ్చాడు చేతిలో ఏదో కాగితం పొట్లం. ఏమిటన్నట్లు చూసింది వినోదిని.

"అమ్మాయి గారూ! మీ పుట్టిన రోజు కదా...! అందుకని... తీపితినాలి. పోకుండ లు తెచ్చాను"

"వీణా! గోపీ నిజంగా పిచ్చివాడే.!.. ఆప్యాయత అభిమానం... అన్నీ కావాలనుకునే పిచ్చివాడు. నాలాగే వాడూ ఓ అనాథ!" అంది.

"ఏయ్! విన్నూ! క్షమించవే...నేనలా ఆలోచించ లేదు".

"నువ్వన్నావని నాకు బాధకాదే... వాడు నా మీద కురిపించే అభిమానంతో చెబుతున్నాను. నేను ఈ ఊరు వచ్చినప్పట్నుంచీ వాడు నా దగ్గరే పనిచేస్తున్నాడు. నాకు పనివాడు కావాలన్న అవసరంతో వాడ్ని నా దగ్గర పనికి పెట్టుకోలేదు. వాడికి ఆశ్రయం ఇవ్వగల్గానన్న తృప్తి కోసం ఇచ్చాను. నీ దయవల్ల పది మందికి ట్యూషన్లు చెప్పుకుని బ్రతికే అవకాశం కల్పించావు."

"అవన్నీ... ఇప్పుడెందుకే...?

"మంచి విషయాలు... మాట్లాడుకోవడా నికి ముహార్తాలు ఎందుకే?"

"మొన్నీమధ్య నాకు జ్వరం వచ్చినపుడు గోపి ఎంత కంగారు పడ్డాడో తెలుసా? పగలంతా నువ్వు... రాత్రంతా వాడు... సేవ చేసారు. వాడు సరిగా భోజనం కూడా చేసేవాడు కాదు. ఉదయమే గుడికి వెళ్ళి దేవుని కుంకుమ తెచ్చిపెట్టే వాడు."

వీణ వినోదిని చెప్పింది శ్రద్ధగా వింటోంది.

"మొన్నటిక మొన్న నాకు చేయి కాలినపుడు భోజనం కూడా తినిపిస్తానని గొడవ చేసాడు. వాడు చూస్తూండగా నేనే పనీ ముట్టకూడదంటాడు. 'అమ్మాయి గారూ! మీరు మహారాణిలా కూర్చోవా లండి' అనేవాడు. వాడికి నేనంటే అంత పిచ్చి అభిమానం."

"చూసావా... నీకెవ్వరూ లేరనున్నావ్? నేనూ వాడూ నీకున్నామని ఇప్పటికైనా తెల్సిందా?"

"కొంత కాలం క్రితం బ్రతుక్కి అర్థం తెలీదు, చావే నాకు పరిష్కారం అనుకున్నాను. ఇపుడు బ్రతకాలనిపిస్తోంది! మనిషికి గాలీ, నీరూ, అన్నం ఎంత అవసరమో.... ప్రేమ కూడా అంతే అవసరం. ప్రేమ పొందలేని మనిషి చచ్చిపోయిన వారితో సమానం. మనకు జీవితంలో ఎంతో మంది ఎదురౌతూ వుంటారు! ఏ ఒక్కరో స్థిరంగా మన మనస్సులో చోటు ఆక్రమిస్తారు.నిన్న రాత్రి ఏదో నవల చదువుతూ.... చదువుతూనే... నిద్రపోయాను! మధ్యలో లేచి చూసేసరికి నా ఒంటి మీద దుప్పటి, తలక్రింద దిండు వుండటమే కాకుండా గోపి నా ప్రక్కనే కూర్చుని తెల్లవార్లూ

అంటూ ఆమెచేతిలో వుంచాడు.

"డబ్బు లెక్కడివీ?"

"డబ్బులు... డబ్బులు... దాచుకున్నవి."

"నిజం చెప్పు?" గట్టిగా అంది.

"రెండు బత్తాలు మోత్తే...."

"ఒరేయ్ గోపీ! నీకెందుకురా... నా మీద ఇంత అభిమానం."

"ఏమో...!"అన్నాడు అయోమయంగా.

వాళ్ళిద్దర్నీ చూస్తుంటే వీణ గుండె ఆర్ద్రమైంది!

గోపి వెళ్ళిపోయాడు.

"వీణా! మాటల్లో మర్చిపోయాను. నిన్న వచ్చిన పెళ్ళికొడుకు ఇంతకీ నీకు నచ్చాడా లేదా?"

"పెళ్ళి కొడుకు బాగానే వున్నాడు... కట్నమే నచ్చలేదు. రెండు లక్షలు కావాలట! చేసుకోను పొమ్మన్నాను."

"మంచి పనిచేసావ్!"

"నన్ను కావాలనుకున్నవాడు ఎవడో రాకపోడులే! నీతో కూర్చుంటే టైమే తెలీదు!. నే వెళ్తానే! మళ్ళీవస్తాను" అంటూ వెళ్ళిపోయింది.

* * * * * *

## సౌందర్య; అసలు పేరు సౌమ్య



మాతృ భాష కన్నడం.

కన్నడంలో మొదటి చిత్రం 'గంధర్వ'.

తెలుగులో మొదటి చిత్రం 'అమ్మోరు'

"ఎక్స్‌పోజింగ్ చేయను. అవసరమైతే సినిమాలనైనా వదులు కుంటాను!" అంటోంది సీరియస్‌గా.

ఎక్స్‌పోజింగ్ మీద బిజినెస్‌ని అంచనా వేసే చిత్రపరిశ్రమలో "ఎక్స్‌పోజింగ్ చేయను గాక చేయను!" అని అనడం ఎంత చిత్రం?

ఉజ్వల

సంధ్యవేళ... నన్నజాజి పందిరి కింద మంచం వేసుకుని నవల చదువుతూ పడుకుంది వినోదిని.

"అమ్మాయి గారూ!" అతి నెమ్మదిగా పిలిచాడు గోపి.

"ఏం కావాలి?" లేచి కూర్చుంది.

"......."

"ఫరవా లేదు చెప్పు..."

"నాకేం వద్దు..."

"మరెందుకొచ్చావ్?"

"మీతో చిన్న మాట చెప్పాలి."

"చెప్పు..."

"అమ్మాయి గారూ..!"

"చెప్పరా..."

"అమ్మాయి గారూ! ఇలా సెప్పొచ్చో లేదో నాకు తెలియదు. మీరు అమ్మాయి గారూ, నేను పనోడిని! అయినా సెప్పాలమ్మాయి గారూ... సెప్తేనే గాని నా మనసు బాగోదు."

"చెప్పు గోపీ!"

"అమ్మాయి గారూ... మీరంటే నాకు సానా ఇట్టం. మిమ్మలను ఒగ్గేసి నేనసలు బ్రతకలేను. నా పానం మీరు, మీరునాకు సానా ఇట్టం మరి మీకు నేనంటే ఇట్టమో కాదో సెప్పండి." అంటూ తుర్రున వెళ్ళిపోయాడు.

ఆకాశం మీద పడ్డట్టు... భూమి కంపించినట్టూ వుంది.... వినోదినికి!

'ఏమిటీ? గోపీకి తనంటే ఇష్టమా? తను లేకపోతే... వాడు బ్రతకలేడా? వాడి వయస్సేమిటీ? తన వయస్సేమిటీ? ఇప్పుడిప్పుడే బ్రతుకులోకి అడుగు పెట్టినవాడు ...వాడు! చివరి దశలో... తను.!

అయినా ఇలాంటి అభిప్రాయం వాడికెలా కల్గింది...?

తనెప్పుడూ అలా ప్రవర్తించలేదే... మొన్నీమధ్యే వాడికి నూనుగు మీసాలొచ్చాయి. వాడి ఆలోచన్లు పక్కదార్లు పడ్తున్నాయా!

సాఫీగా సాగిపోయే జీవితంలో తుఫానులా ఇదేమిటి? వాడికి ఎందుకిలాంటి కోరిక కల్గింది? బహుశా తనమీద వాడికి జాలేమో...! ఏమైనా కానీ... తెల్లారితే... వాడికి తనేం చెప్పాలి?

ఇది తప్పు అని చెప్తే, వాడు భరించగలడా? ఏ అఘాయిత్యమైనా చేస్తే... అమ్మో... అలాని... తన మనసు వాడ్ని స్వీకరించలేదు. ఏంచేయాలి? వీణతో మాట్లాడాలి... అవును... మాట్లాడాలి...' రాత్రంతా... ఆలోచిస్తూనే వుంది!

* * * * * *

ఆమె కళ్లు ఎర్రగా వున్నాయి.

వినోదిని మంచం దగ్గరకు కాఫీ తీసుకుని వచ్చాడు గోపి. వినోదినిని ఆ స్థితిలో చూసి కంగారు పడిపోయాడు.

"అమ్మాయిగారూ! అలావున్నారేం? ఒంట్లో బావుండ లేదా..?" అడిగాడు.

"ఏంలేదు. బాగానే వున్నాను."

"అమ్మాయిగారూ! నేనడిగిన దానికి సమాధానం సెప్పాలి. సెబితే కానీ... ఈయేల ఈడ నుండి కదల్ను" అన్నాడు.

"గోపీ! నీతో చాలా మాట్లాడాలి..."

"మాటలన్నీ తరవాతమ్మాయి గారూ... ముందు నేనంటే మీకు ఇట్టమా... కాదా... అది సెప్పండి."

గోపీ పట్టుదల మనిషి, వదల్డని తెల్సు. ఎలాగో చెప్పింది. ఇష్టమేనని.

అంతే! వాడు ఒక్క ఉదుట్న వినోదిని రెండు కాళ్లూ చుట్టేశాడు! వాడి కళ్ళల్లో ంచి అవిరామంగా నీళ్లు స్రవిస్తున్నాయి. మనసు పిచ్చి ఉత్సాహంతో గంతు లేస్తోంది.

"అమ్మా..." సృష్టి మొత్తం స్పందిం చేలా పిలిచాడు.

ఆశ్చర్యం... ఆనందంతో ... నోట మాట రాలేదు వినోదినికి.

"అమ్మాయిగారూ!ఈ దిక్కుమాలినోడ్ని సేరదీసి అన్నంపెట్టారు. మీలో అమ్మని సూసుకున్నాను. ఇలా పిలవటానికి నేను తగనని తెల్సినా... ఎందుకో అమ్మాయి గారూ... అమ్మ కావాలనిపిస్తోంది!"

"గోపీ! నువ్వెంత పెద్ద వాడివయ్యా వయ్యా! నీయిష్టం! నీకెలా పిలవాలనిపిస్తే అలా పిలువ్ గోపీ!" అంటూ గోపీ భుజాలు పట్టుకుని పైకి లేపింది.

వాడి కళ్లు మెరిసాయి... ఆమె ఆలోచిస్తోంది! ఇపుడు తామిద్దరూ అనాథలు కారు... ఒకరికోసం ఒకరు!

వినోదిని...మనసులో ఏదో అపరాధ భావం! గోపి అంటే తనకి ఇష్టమో కాదో చెప్పమంటే... సమాజంలో అందరూ ఆలోచించినట్టే తనూ ఆలోచించింది! ప్రేమకు నిర్వచనం ఒకే కోణంలోంచి చూడ గల్గింది!

ఇప్పుడే తెల్సింది. అదీ... ఒక మామూలు వ్యక్తి ద్వారా!

గోపీ తనకన్నా చిన్న వాడైనా వ్యక్తిత్వంలో తన కన్నా వందరెట్లు ఉన్నతంగా కన్పించాడు.

గోపీ పెద్ద మనసుకు వినోదిని మనసులోనే జోహార్లర్పించింది! *




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్